MCA students actively participate in various academic, technical, cultural, sports, and extracurricular activities conducted by different colleges and universities. Their achievements and participation demonstrate their skills, creativity, leadership, teamwork, and overall personality development.

2025-26

S.No.	Roll Number	Name of the Student	Type of Achievement
1	24FFMCA004	K. Bharathi	Code-War Winners in KORM Mahostav-2026
2	24FFMCA018	T. Harshitha	Code-War Winners in KORM Mahostav-2026
3	24FFMCA020	V. Haseena	Code-War Winners in KORM Mahostav-2026
4	24FFMCA024	B. Himaja	Code-War Winners in KORM Mahostav-2026
5	24FFMCA029	K. Kalyani	Code-War Winners in KORM Mahostav-2026
6	24FFMCA040	M. Manjula	Code-War Winners in KORM Mahostav-2026
7	24FFMCA034	I. Madhu Vani	XIX National level Technical Symposium Winner



జాతీయ సదస్సులో అన్నమాచార్య విద్యార్థుల

రాజంపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

కడపలోని కెఒఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ సదస్సులో అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రతిభా చాటారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న అనేక ఇంజినీరింగ్, పీజీ విద్యాసంస్థల విద్యార్థులు తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో కమ్మర కల్యాణి , కుమ్మెతా భారతి కోడ్ ఓ వార్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతిని సాధించారు. అలాగే బోయిలా హిమజ, వెల్తూరి హసీనా, మొరసా మంజుల, తల్లా హర్షిత విద్యార్థులు కూడా అదే పోటీలో పాల్గొని విశేష ప్రతిభను ప్రదర్శించారు. వారు తమ సాంకేతిక వరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకుంటూ, జాతీయ స్థాయిలో ప్రతినిధులుగా నిలిచారు.విద్యార్థుల విజయాన్ని ఉప కులపతి డా. ఈ. సాయిబాబా రెడ్డి , ఎంసీఏ హెచ్ ఓ డి డా. సి. మధనకుమార్ రెడ్డి అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించి, వారిని ప్రగతిపథంలో నడిపిస్తాయని పేర్కొన్నారు.



అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఎంసీఏ విద్యార్థినికి జాతీయ సాంకేతిక సదస్సులో ప్రత్యేక పురస్కారం

రాజంపేట మార్చి 04: (ఈరోజు పత్రిక ప్రతినిధి): అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేటకు చెందిన ఎంసీఏ (మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్) ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నంద్యాలలోని ఆర్‌కేఎం ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు రిపుల్ 2కె 26'' లో మరుకుగా పాల్గొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం నిర్వహించిన ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న అనేక ఇంజినీరింగ్ మరియు పీజీ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు సాంకేతిక అంశాలపై అవగాహన పెంపొందించడానికి మంచి వేదికగా నిలిచింది.

ఈ సదస్సులో భాగంగా నిర్వహించిన పత్రాల సమర్పణ పోటీలో అన్నమాచార్య విశ్వవిద్యాలయానికి చెందిన ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఐ. మధు వాణి పాల్గొని ''క్లోజింగ్ టెక్స్ట్ ఇన్ ఇమేజ్ యూజింగ్ స్టెగనోగ్రఫీ విత్ క్యాప్చా ధృవీకరణ'' అనే అంశంపై తన పరిశోధనాత్మక పత్రాన్ని సమర్పించారు. ఈ ప్రదర్శనలో భాగంగా చిత్రాల్లో గోప్య సమాచారాన్ని స్టెగనోగ్రఫీ సాంకేతికత ద్వారా దాచడం మరియు అదనపు భద్రత కోసం క్యాప్చా ధృవీకరణ విధానాన్ని ఉపయోగించడం ద్వారా సమాచార భద్రతను ఎలా మెరుగుపరచవచ్చో వివరించారు. డిజిటల్ కమ్యూనికేషన్‌లో సమాచారాన్ని సురక్షితంగా పంపిణీ చేయడానికి ఈ విధానం ఉపయోగకరమని ఆమె వివరించారు. ఆమె అద్భుతమైన ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలు ప్రశంసలు అందజేయడంతో పాటు ప్రత్యేక పురస్కారంను ప్రదానం చేశారు. విద్యార్థినీ ఈ విజయాన్ని అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. ఈ. సాయిబాబా రెడ్డి , ఎంసీఏ విభాగాధిపతి డా. సి. మధనకుమార్ రెడ్డి మరియు అధ్యాపకులు అభినందించారు. ఇటువంటి జాతీయ స్థాయి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చెంది, భవిష్యత్తులో మంచి అవకాశాలను సాధించడానికి దోహదపడుతుందని వారు తెలిపారు.